క్లుప్తంగా

ఆదివాసీ చిత్రలేఖనంపై శిక్షణ



వేసిన చిత్రాలతో శిక్షణార్థులు

సీతంపేట: మండలంలోని ఇప్పగూడలో ఆదివాసీ చిత్రలేఖనంపై వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్ సవర మోహనరావు చిత్రలేఖనంపై యువతకు మెలకువలు నేర్పించారు. మూడు మండలాలకు చెందిన 30 మంది యువత శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీసీఓ మిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విక్రాంత్, తదితరులు

పాలకొండ: గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆవిష్కరించారు. శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, లైబ్రేరియన్ బి. గణేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లిల్లీపుష్పనాథం, వెలమల మన్మధరావు, కడగల రమణ, తుమ్మగుంట శంకరరావు, కిల్లారి మోహన్, బాసూరు కాంతారావు, ముద్దాడ చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

వీరఘట్టం: చీకటిని పారద్రోలి ప్రతి కుటుంబంలో ఈ దీపావళి వెలుగులు నింపాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఆకాంక్షించారు. వండవలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ప్రజలందరూ దీపావళి పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు.

ఉన్నత విద్యకు డాక్టర్ ఫణికుమార్..



వైద్యాధికారి ఫణికుమార్

భామిని: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో పదేళ్లుగా వైద్యాధికారిగా సేవలందిస్తున్న ఎస్. ఫణికుమార్ ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్తున్నారు. దీంతో సహచర సిబ్బంది శనివారం ఆయన్ను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వైద్యాధికారి పసుపులేటి సోయల్, సీహెచ్‌ఓ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

భామిని: ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు విధిగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్థానిక పీహెచ్‌సీకి రెండో వైద్యాధికారిగా సంతోషిలక్ష్మిని నియమించింది. విశాఖపట్నం నుంచి ఈమె బదిలీపై వచ్చి శనివారం బాధ్యతలు స్వీకరించారు.


శనిత్రయోదశి పూజలు

రాజాం: పట్టణంలో కూరాకులు వీధిలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శనీశ్వరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎం.హరగోపాలశర్మ, ఎం.మణిశర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నవగ్రహాలకు శాంతి పూజలు చేశారు. అనంతరం శివాలయంలో అభిషేకాలు చేశారు.

అంతర విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపిక

రాజాం సిటీ: ఈ నెల 13 నుంచి 18 వరకు కేరళ యూనివర్సిటీలో జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ పోటీలకు జీఎంఆర్ ఐటీ విద్యార్థి డి.చందు ఎంపికైనట్లు పీడీ బీహెచ్ అరుణ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇటీవల విజయనగరం ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో చందు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. విద్యార్థి ఎంపిక పట్ల జేఎన్‌టీయూ జీవీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్ ఎస్‌వీ ప్రసాద్, ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, స్టూడెంట్స్ డీన్ డాక్టర్ వి.రాంబాబు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

అబుల్ కలాం సేవలు మరువలేనివి



అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముస్లిం పెద్దలు

బొబ్బిలి: భారత తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యావ్యాప్తికి చేసిన సేవలు అమోఘమని వక్తలు అన్నారు. పట్టణంలోని ముస్లిం వీధిలో శనివారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి స్థానిక ముస్లిం పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కళావతి



భామిని: నల్లరాయిగూడలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: అన్నివర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఆర్థిక ఎస్టిమేట్ కమిటీ చైర్‌పర్సన్, స్థానిక శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని నల్లరాయిగూడ, రేగిడి, ఇసుకగూడ, సన్నాయిగూడ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచ్ బిడ్డిక గొయింతి, బిడ్డిక నూకయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పాలక ఉషారాణి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే నాలుగున్నరేళ్ల కాలంలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు.

అనంతరం ప్రజా సమస్యలపై ఆరా తీశారు. నల్లరాయిగూడలో వీధి కాలువలు నిర్మించాలని ప్రజలు కోరగా.. వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. తివ్వాకొండలపైన గల రేగిడి గిరిజనగూడకు అతికష్టంపై ఎమ్మెల్యే కళావతి చేరుకుని గిరిజనులతో మమేకమయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, జేసీఎస్ కో ఆర్డినేటర్ కె.చంద్రశేఖర్, డైరెక్టర్ కె.ఆంజనేయులు, పార్టీ నాయకులు బోడ్డేపల్లి ప్రసాద్, రొక్కం రమేష్, మేడిబోయిన చలపతి, చిన్నయ్యదొర, సర్పంచ్‌లు జామి ప్రభాకర్, తొగరాన శ్రీను, మడపాన కేశవ, వై.పాపినాయుడు, కె. ఫల్గుణరావు, కో ఆప్షన్ సభ్యుడు విశ్వనాథ పట్నాయక్, ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి, ఈఓపీఆర్‌డీ కృష్ణారావు, ఏపీఓ తులసీదాస్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సేంద్రియ పంటల విక్రయ కేంద్రం ప్రారంభం

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని మండ గ్రామంలో మహిళ రైతు వై.శాంతి ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన కూరగయాలు, ఆకుకూరలు సొంతంగా మార్కెటింగ్ చేసుకునేందుకు మార్కెటింగ్ స్టాల్‌ను ఏర్పాటు చేసుకుంది. ఈ స్టాల్‌ను ప్రకృతి వ్యవసాయం డీపీఎం పి.షణ్ముఖరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1.50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను సాగుచేసుకుంటున్న శాంతి, తన పంటలను తానే స్వయంగా మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంటీలు జి.నిర్మలాదేవి, నరసింహ, రాజేశ్వరి, గౌరీ తదిరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

రేగిడి: రేగిడి గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకుడు శాసుబిల్లి లక్షున్నాయుడు ఇటీవల అనారోగ్యం బారినపడి కోలుకోవడంతో ఎమ్మెల్యే పాలవలస విక్రాంత్ శనివారం ఆయన్ను పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ పి.రామచంద్రినాయుడు,కె.సురేష్‌కుమార్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

గరుగుబిల్లి: మేకలు, గొర్రెల పెంపకం పట్ల పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని ఉల్లిభద్ర పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి సురేష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు కారణంగా గొర్రెలకు, మేకలకు పలురకాల వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించి చికిత్స అందించాలని సూచించారు. లేదంటే వాటి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మండలంలోని రావుపల్లి, ఉద్దవోలు, చినగుడబ, శివ్వాం, గొల్లవానివలస, కొత్తూరు, పిట్టలమెట్ట, ఉల్లిభద్ర, గిజబ, తోటపల్లి తదితర గ్రామాల్లో మేకల పెంపకందారులకు అవగాహన కల్పించారు.

ఆర్థిక సాయం..



దిమ్మిడిజోలలో బాధితుడు గోపాలకృష్ణకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగనన్న ముందుంటారని స్థానిక ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి అన్నారు. మండలంలోని దిమ్మిడిజోలకు చెందిన కేవటి గోపాలకృష్ణ విద్యుత్ షాక్‌తో కాళ్లు, చేయి పోగొట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో బాధితుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 4 లక్షలు మంజూరు చేయించారు. బాధితుడికి శనివారం చెక్ అందజేశారు. కార్యక్రమంలో గెల్లంకి రమేష్, కాగితాపల్లి కృష్ణారావు, వలరౌతు రామారావు, తోట సింహచలం, బోనగడ్డి ధర్మారావు, కొత్తకోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి

గరుగుబిల్లి: దీపావళి సందర్భంగా మందుగుండు సామగ్రిని విక్రయించే విక్రయదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ ఎం.రాజేష్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అనుమతి లేకుండా మందుగుండు సామగ్రి విక్రయించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి పొందన విక్రయదారులు దుకాణాల వద్ద విధిగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

డీఐజీ సందర్శన



పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఐజీ హరికృష్ణ

కురుపాం: మండలంలోని నీలకంఠాపురం పోలీస్ స్టేషన్‌ను విశాఖపట్నం డీఐజీ ఎస్.హరికృష్ణ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలతో మంచిగా నడచుకోవాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాలకొండ డీఎస్పీ జి.వి.కృష్ణారావు, సీఐ సత్యనారాయణ, ఎస్సై డి.అనీల్‌కుమార్ ఉన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, తదితరులు

బొబ్బిలి: పట్టణంలోని శ్రీకళాభారతి ఆడిటోరియం వద్ద ఈనెల 22న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అత్యధిక మంది బీసీలున్న బొబ్బిలి నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, ఉప ముఖ్యమంత్రులు పి.రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్‌నాథ్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, జేసీఎస్ పట్టణ, మండల ఇన్‌చార్జిలు రేజేటి ఈశ్వరరావు(విసు), తమ్మిరెడ్డి దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సామాజిక సాధికారత

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

సాలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధ్యమని డిప్యూటీ సీఎం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. స్థానిక పట్టణంలోని ఆయన స్వగృహంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతానికి పైగా హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. నవరత్నాలు(తొమ్మిది పథకాలు)తో పాటు దాదాపు 33 సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు మేలు జరిగేలా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని, గతంలో ఏ ప్రభుత్వమూ చేయని అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వం చేస్తోందన్నారు. ప్రతీ ఇంటికి కనీసంగా రెండు సంక్షేమ పథకాలు వస్తున్నాయని, దీంతో ఎక్కడకు వెళ్లినా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుండడం చూసి, ఆనందంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో ఏ పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా అప్పటి జన్మభూమి కమిటీల ప్రమేయం లేకుండా వచ్చేవి కావన్నారు. కాని ఇప్పుడు ఎవరి ప్రమేయం అవసరం లేదన్నారు. అర్హులైన వారి వద్దకే పారదర్శకంగా పథకాలు వచ్చి, చేరుతున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, పథకాలు పారదర్శకంగా వస్తున్నాయన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలు ఇవ్వగా, అందులో 20 హామీలు కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరలేదన్నారు. ముఖ్యంగా గిరిజనులకు ఇచ్చిన హామీలను మర్చిపోయారన్నారు. ప్రస్తుతం జగనన్న సర్కారు మాత్రం అన్ని వర్గాల ఉన్నతికి పెద్దపీట వేస్తోందన్నారు. టీడీపీ పాలనలో ట్రైకార్‌లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని మరోసారి సీఎంను కోరుతామని స్పష్టం చేశారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని డిప్యూటీ సీఎం కోరారు.

ప్రజారక్షణ భేరిని విజయవంతం చేయాలి



బొబ్బిలి: ప్రజారక్షణ భేరిలో సీపీఎం నాయకులు

రేగిడి: ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిన బీజేపీని గద్దె దించాలని, అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్.రామ్మూర్తినాయుడు, సీపీఎం నాయకులు వి.రమణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలో ఉంగరాడ మెట్ట, బూరాడ, చిన్నశిర్లాం తదితర గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఆటోతో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంకరరావు, అప్పలరాము, సత్యారావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొట్నూరు శంకరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని బజారు కూడలిలో శనివారం ప్రచారం నిర్వహించారు. పెట్రోలు, నిత్యావసరాల ధరల పెంపుతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతోందని అన్నారు. ప్రజారక్షణ భేరిలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్.గోపాలం, ఎ.సురేష్, బి.శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జైత్రయాత్రగా.. సామాజిక యాత్ర



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- 16న రాజాంలో సామాజిక సాధికార బస్సుయాత్ర
- రాజాంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమయ్యేలా యాత్ర విజయవంతం కావాలి
- పార్టీ క్యాడర్‌తో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన, తదితరులు

రాజాం: ఈ నెల 16న రాజాంలో వైఎస్సార్‌సీపీ చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రాజాం పట్టణంలో సూర్యదుర్గా కళ్యాణ మండపంలో రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణులతో శనివారం బస్సు యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు రాజాంలో నిర్వహించిన అన్ని కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని, ఈ నెల 16న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కూడా విజయవంతం కావాలని కోరారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రతో వైఎస్సార్‌సీపీ రాజాం ఎమ్మెల్యే గెలుపు ఖాయమనే విషయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెలియాలని అన్నారు.

రుణం తీర్చుకునే సమయం..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందారని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ ఈ సామాజిక బస్సు యాత్రలో పాల్గొని ఈ ప్రభుత్వానికి తమ మద్దతు తెలపాలని కోరారు. సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుని ఆయన రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

అన్ని వర్గాలనుంచి స్పందన

ఇప్పటికే సామాజిక సాధికార బస్సు యాత్ర పూర్తయిన చోట్ల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, రాజాంలో ఈ నెల 16న జరిగే బస్సు యాత్ర సమాచారాన్ని గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కోరారు. వైఎస్సార్‌సీపీ, సీఎం జగన్‌పై ఉన్న అభిమానంతో ప్రజలే స్వచ్ఛందంగా తరలివచ్చి యాత్రను జయప్రదం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యాత్రతో రాజాంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, డాక్టర్ తలే రాజేష్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కనకల రఘురామరాజు, ఎంపీపీలు ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, దార అప్పలనరసమ్మ, రాజాం పట్టణం, రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల పార్టీ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, కరణం సుదర్శనరావు, గురుగుబెల్లి స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు సత్యనారాయణ, కామోదులు శ్రీనివాసరావు, రాగోలు రమేష్‌నాయుడు, పాలవలస రామచంద్రినాయుడు, మరిశర్ల విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, టంకాల అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విప్లవంలా..

రాష్ట్రంలో సామాజిక సాధికార బస్సుయాత్ర ఒక విప్లవంలా కొనసాగుతుందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో ఈ యాత్ర విజయవంతంగా జరిగిందని, రాజాంలో అంతకుమించి విజయవంతం కావాలన్నారు. ఈ ప్రాంతాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు ఉన్నత పదవుల్లో ఉండగా, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమాన్ని పొందారని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి బస్సు యాత్రపై ప్రజలకు అవగాహన కల్పించి, యాత్రలో పాల్గొనేలా చూడాలని కోరారు.

జర్నలిస్టుల హర్షం



ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును సత్కరిస్తున్న జర్నలిస్టులు

బొబ్బిలి: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును శనివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడం హర్షనీయమన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలను సడలించి జర్నలిస్టులందరికీ మూడు సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, శంబంగి వేణుగోపాలనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జిలు రేజేటి ఈశ్వరరావు(విసు), తమ్మిరెడ్డి దామోదరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగులవలస వ్యాస్‌బాబు, బొబ్బిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కందుల శ్రీనివాసరావు, చుక్క జగన్, రుంకాన రమేష్, ఆదినారాయణ, మహ్మద్ రఫీ, ఆచారి ఆదినారాయణ, కిరణ్ కుమార్, రఘునాథరావు, వెంకీ, ఆర్‌కే నాయుడు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనిద్దాం..



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

రేగిడి: సనాతన ధర్మం పేరుతో జరిగే మతన్మోదాన్ని ఖండించి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనిద్దామని సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లేపల్లి రామ్‌గోపాల్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బోనెల అప్పారావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కృష్ణయ్య అన్నారు. మండలంలో సంకిలి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19న ఎచ్చెర్లలో నిర్వహించే అంబేడ్కర్ జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంకిలి అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈ జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు నల్లబారికి గురుమూర్తి, సంకిలి సర్పంచ్ బుడుమూరు పట్టాభి, అంబేడ్కర్ జాతర కన్వీనర్ బొంపల రమణ, తదితరులు పాల్గొన్నారు.